

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 14 డిసెంబర్ 2024 13 పేజీలు


## అసైన్డ్ భూములపై విచారణ

# కబ్జాదారుల్లో ఆందోళన






- గత 10 ఏళ్ల భూ పంపిణీపై విచారణ ప్రారంభించిన అధికారులు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 300 ఎకరాల అక్రమ అసైన్డ్ భూపందేరం గుర్తింపు ?
- భూములను వెనక్కి తీసుకునే దిశగా చర్యలు ప్రారంభించిన అధికారులు
- కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో కదలిన రెవెన్యూ యంత్రాంగం
- అసైన్డ్ భూములు పొందిన వారిలో అత్యధికం బిఆర్ఎస్ నాయకులే
- అధికారుల చర్యలపై కలవర పడుతున్న కబ్జాదారులు
- నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన అసైన్డ్ ల్యాండ్ పట్టాలు

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో..

### వంద శాతం మందికి

## ఆరోగ్య మహిళ పరీక్షలు పూర్తి చేయాలి

- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో..

సూర్య కరీంనగర్ ప్రతినిధి





## పకడ్బందీగా గ్రూప్ -2 పరీక్షలు

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్
- పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ
- మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు
- అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

సూర్య జగిత్యాల ప్రతినిధి

డిసెంబర్ 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ -2 పరీక్షలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ (మిగతా 2లో)



## రహదారి పక్కన వ్యర్థాల తొలగింపు



రహదారి పక్కనే వ్యర్థాలు..పేరుకు పోయిన చెత్త...!

- కుక్కలు పందులు కోతుల స్వైర విహారం
- పట్టించుకోని అధికారులు

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట -నర్మాల ప్రధాన రహదారి గుండా వెంకటాద్రి చెరువు సమీపంలో ప్రధాన రహదారి పక్కనే చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు వేస్తున్నారు. కుక్కలు కోతులు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో మండల కేంద్రానికి వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముక్కు మూసుకొని పోవాల్సి వస్తుందని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సూర్య ఎఫెక్ట్

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట- నర్మాల ప్రధాన రహదారి మార్గంలో రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడంతో " రహదారి పక్కనే వ్యర్థాలు పేరుకుపోయిన చెత్త.. కుక్కలు పందులు కోతుల స్వైర విహారం పట్టించుకోని అధికారులు" అనే శీర్షికన గురువారం సూర్య ప్రచురించగా గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు.రోడ్డు పక్కనే ఉన్న చెత్త కుప్పలను తొలగించారు.

## జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుల డ్యాన్స్‌లు

### - అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం

సూర్య జగిత్యాల

డ్యూటీ టైంలో రోగులను గాలికి వదిలేసి ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు నర్సులు చిందులు వేశారు. ఏకంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓ గదిలో అతిగా సౌండ్ పెట్టి డాన్స్ ప్రోగాం మొదలు పెట్టారు. పేషంట్స్ ఉన్న వార్డుల మధ్యలో గల రూమ్ నుంచి డిస్టబెన్స్ రావడంతో రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆస్పత్రి ఆర్ఎంవో సుమన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విహెచ్పి నాయకులు ఆస్పత్రి సూపరిండెంట్ (మిగతా 2లో)



# అసైన్డ్ భూములపై విచారణ - కబ్జాదారుల్లో ఆందోళన

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జాపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. వందల ఎకరాలు అసైన్డ్ భూముల పేరిట రాయించుకున్న కబ్జాదారుల గుండెల్లో గుబులు రేకెత్తించేలా అధికారులు చర్యలు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ నాయకులు తమ పేరు రాయించుకున్నట్లు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆరోపించిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్రమంగా పొందిన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటామని అప్పుడే కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డాక అసైన్డ్ భూముల కబ్జాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో గత పది సంవత్సరాల కాలంలో అసైన్డ్ భూములను పొందిన వారి చిట్టాను పరిశీలిస్తున్న అధికారులు అనర్హులు ఎవరో తేల్చే పనిలో పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పెద్దలు, అధికారుల అండదండలతో అసైన్డ్ భూములు పొందిన వారి భరతం పట్టేందుకు సిద్ధమవుతున్నారు

**- కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో కదలిన యంత్రాంగం?**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని గత ప్రభుత్వ హయాంలో ఆరోపించిన స్థానిక నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అక్రమంగా అసైన్డ్ భూముల పొందిన నాయకుల చిట్టా రూపొందించి జిల్లా కలెక్టర్ కు అందించినట్లు సమాచారం. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ భూముల కబ్జా పై ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్ ఆదేశాలతో దర్యాప్తు చేస్తున్న జిల్లా అధికారులు ఇప్పటివరకు 300 ఎకరాలపైగా ప్రభుత్వ భూమిని అసైన్ చేసుకున్న వారి వివరాలను సేకరించినట్లు సమాచారం. పకడ్బందీగా అన్ని ఆధారాలతో అసైన్డ్ భూముల కబ్జా బాగోతంపై నివేదికలు రూపొందించి,జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పించడంతోపాటు కబ్జాదారులపై చర్యలకు సిఫారసు చేసినట్లు కూడా తెలుస్తోంది.

**- కబ్జాదారుల గుండెల్లో గుబులు రేపుతున్న అధికారుల చర్యలు**

ప్రభుత్వ భూముల కబ్జా బాగోతంపై అధికారుల ఆరా కబ్జాదారుల గుండెల్లో గుబులు రేకెత్తిస్తోంది. గతంలో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా తమ పేర్లపై ప్రభుత్వ భూములను అసైన్ ల్యాండ్ పట్టాలు చేయించుకున్న రాజకీయ నాయకులు ఇప్పుడు కలవర పాటకు గురవుతున్నారు. ఇంతకాలం గుట్టు చప్పుడు కాకుండా సాగిన వ్యవహారం కొంతమంది కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తోంది. నియోజకవర్గంలో తంగేళ్లపల్లి మండలంలోని సారంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు సిరిసిల్ల మండలంలోని సరదాపూర్, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలలో ఎక్కువగా ప్రభుత్వ భూములు కబ్జా కు గురై అయినట్లు తెలుస్తోంది. అధికారుల అండతో గత అధికార పార్టీ నాయకులు తమ పేరు మీద, తమ బంధు వర్గం పేరు మీద మూడు నుంచి నాలుగు ఎకరాలు అసైన్డ్ ల్యాండ్ పట్టాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఇందుకుగాను అప్పట్లో రెవెన్యూ అధికారులకు సైతం భారీగానే ముడుపులు ముట్ట చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

**- నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ ల్యాండ్ పట్టాలు జారి**

గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో జిల్లాలో జరిగిన అసైన్డ్ ల్యాండ్ పట్టాల పంపిణీ నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు తెలుస్తోంది. నిజానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని అసైన్డ్ ల్యాండ్ పంపిణీ కమిటీలో సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పాటు ఆయా రెవెన్యూ డివిజన్ ల ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ గుర్తించిన పేదలకు జిల్లా కలెక్టర్ అనుమతితో అసైన్డ్ ల్యాండ్ పట్టాలను అందజేయాల్సి ఉంటుంది. అంతకుముందు అసైన్డ్ ల్యాండ్ పొందుతున్న వివరాలను ఆయా గ్రామాలలో గ్రామసభల్లో తీర్మానం కూడా చేయాల్సి ఉంటుంది. కానీ గత పదేళ్ల కాలంలో 164 మంది పేద దళిత మహిళలకు ఇచ్చిన అసైన్ ల్యాండ్ పట్టాలు మినహా మిగిలిన పట్టాలు ఏవి అసైన్ ల్యాండ్ కమిటీ ఆధ్వర్యంలో జరగలేదని తెలుస్తోంది. అసైన్డ్ ల్యాండ్ పట్టాలు పొందిన వారికి సంబంధించి చాలామందికి ప్రొసీడింగ్స్ కూడా రెవెన్యూ శాఖలో లేనట్లు సమాచారం. కేవలం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల సిఫారసుతో,అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా పట్టాల పంపిణీ సాగినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.దీంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనర్హులను గుర్తించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకునే దిశగా కసరత్తు ప్రారంభించినట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.

**భూములు స్వాధీనమా.. కేసులు పెట్టి జైలుకా..**

ఇటీవల బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి క్రషర్ నడిపిస్తున్నాడనే అభియోగంపై కేసులు పెట్టి జైలుకు పంపడంతో సిరిసిల్లలో అలజడి ప్రారంభమైంది. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అత్యంత సన్నిహితునిపైనే అధికారులు కేసులు పెట్టి జైలుకు పంపడంతో మిగతా అసైన్డ్ భూముల పొందిన వారిలో కూడా భయం మొదలైంది. ఇటీవలే సిరిసిల్ల పట్టణంలోని ప్రముఖ బిఆర్ఎస్ నాయకుని తమ్ముడు తనకు కేటాయించిన మూడు ఎకరాల అసైన్డ్ భూమిని రద్దు చేసుకోవడం కూడా పట్టణంలో చర్చనీ అంశమైంది. భూములు అక్రమంగా పొందినట్లు గుర్తిస్తే అధికారులు కేసులు పెట్టి జైలుకు పంపిస్తారని భయం కబ్జాదారుల్లో నెలకొంది. అక్రమమని తేలిన భూములను నోటీసులిచ్చి వెనక్కి తీసుకుంటే సరే, కానీ కేసులు పెట్టి జైలుకు పంపితే ఎలా అన్న చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది.

**భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది**

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా కబ్జాకు గురైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పేదలకు దక్కాల్సిన అసైన్డ్ భూములను బిఆర్ఎస్ నాయకులు పంచుకోవడం దుర్మార్గం. ప్రభుత్వ అండతో గతంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటీఆర్ అనుచరులు దోచుకున్నారు. ప్రభుత్వ భూములకు ఎన్వోసీ తీసుకొని క్రయవిక్రయాలకు కూడా పాల్పడ్డారు. ప్రజా ప్రభుత్వంలో గతంలో జరిగిన అవకతవకలను బయటకు తీస్తాం. ప్రభుత్వ భూములు అన్నింటిని కాపాడే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

# వంద శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు పూర్తి చేయాలి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నగరంలోని లక్ష్మీనగర్ లో గల కె.ఈ.ఎస్ గార్డెన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మెడికల్ ఆఫీసర్లు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అన్నారు. వారి కేంద్రం పరిధిలో గల మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా సుమారు రూ.50 వేలు ఖరీదు చేసే 54 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ వంటి ప్రమాదకర



వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు.గర్భిణీలకు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి అని సూచించారు. ఈ పరీక్షల వల్ల గర్భస్థ శిశువు, గర్భిణీ ఆరోగ్యం పూర్తిస్థాయిలో అంచనా వేయవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే పనిచేస్తాయని, లాభాపేక్ష ఉండదని తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా బోధన అందిస్తున్న అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని సూచించారు. మహిళలు ఆకుకూరలు, కూరగాయలు పండ్లతో కూడిన సమతుల ఆహారాన్ని భుజించాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై మహిళలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నారని, వీరి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య మహిళ క్లినిక్ లో వారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు.అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ సాజిదా, కార్పొరేటర్ స్వప్న, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుల డ్యాన్సులు

(మొదటి పేజీ తరువాయి)

రాములు కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. డ్యూటీ టైంలో డాన్సులు చేసిన వారిపై ఎంక్వయిరీల పేరుతో కాలయాపన చేయకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ కు సూచించారు. పేషంట్లను పట్టించుకోకుండా డ్యూటీ టైం లో అది కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో డాన్సులు చేయడం ఏంటని అనుమతులు ఇచ్చిన వారితోపాటు ముందస్తు క్రిస్మస్ వేడుకల పేరుతో డాన్సులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పేషెంట్ల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# పకడ్బందీగా గ్రూప్ -2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో డిసెంబర్ 15 ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు, 16 సోమవారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. పరీక్షకు మొత్తం 10907 ,మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 35 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని, జగిత్యాల,కోరుట్ల, మెట్ పెల్లి, జేఎన్టీయూ, కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 35 డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 35,చీఫ్ సూపర్ ఇండెంట్స్ 35,ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరిండెంట్లు , ఆర్డీఓ, జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీరు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

**- ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులో ఉన్న చెరువులోకి మురుగునీరు వెళ్లకుండా, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. గుండ్ల చెరువు నీరు మురుగునీటితో కలుషితం అవుతుందని పలువురు హుజురాబాద్ ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయన శుక్రవారం మురుగు నీరు వెళ్లే ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పలు విషయాలపై చర్చించారు. నీరు కలిషితం కాకుండా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఆర్ఐ శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కొండపాక ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం సందర్శించింది. గత సంవత్సరం ఆరోగ్యం కేంద్రం అసెస్ మెంట్ క్రింద ఎంపికావడం జరిగింది. అందులో భాగంగా కేంద్ర వైద్యుల బృందం శమబనో, భరత్ కుమారులు రాగా జిల్లా ఉప వైద్యాధికారి చందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వరుణ లు ఘన స్వాగతం పలికారు. ఆరోగ్య ప్రమాణాల ప్రకారం కొనసాగుతుందని సమావేశం నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## బీసీ సాధికారిత సంఘం
# ఉమ్మడి కరీంనగర్ కన్వీనర్‌గా పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**

బీసి సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా పొలాస నరేందర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య శుక్రవారం పొలాస నరేందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్‌గా, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా పట్టణ, మండల, గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను పొలాస నరేందర్ కు అప్పగించడం జరిగింధని తెలిపారు. బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కొరకు, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గోరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు.జనాభా ప్రాతిదికన బీసీల సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పొలాస నరేందర్‌ను కొండ దేవయ్య శాలువాతో సన్మానించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ తనను నియమించిన



రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు, మారం కుమార్, ఇప్పపూల అజయ్,కొండ కనుకయ్య కాన్సిలర్స్ తో పాటుగా, మైలారము రాము, కూరగాయల కొమురయ్య, ఇళ్ళందుల వెంకటేశం, సిహెచ్ రామస్వామి గౌడ్, తుపుకారి సత్తయ్య, దువ్వాక గంగాధర్,సాగరం రాజు, ఉయ్యాల భూమయ్య,కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్, కత్రోజు జ్ఞానేశ్వర్,దురిషెట్టి నాగరాజు,కూర రవీందర్,మ్యాన రాజేష్, చింతలఠాణ దేవయ్య, ఉప్పుల భూమయ్య,గోనెల సత్తయ్య గౌడ్,ఎన్నం ఎల్లయ్య,పిట్టల అంజి, ఓన్నారపు దేవయ్య, శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**సూర్య చందుర్తి**



రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఏడిఏ రామారావు అన్నారు. చందుర్తి రైతు వేదికలో శుక్రవారం చందుర్తి మండల ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భం గా ఏడీఏ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎరువుల నిల్వలు సరిపడా ఉండే లా చూసుకోవాలని, ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకం జరగా లని, రైతులకు రసీదు తప్పకుండా ఇవ్వాలని,స్టాక్ అండ్ ప్రైస్ బోర్డు డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎలాంటి ఎరువుల కొరత రాకుండా ఉండేలా ముం దుగానే నిల్వ చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసా య అధికారి దుర్గరాజు ఏఈవోలు రమ్య, శిరీష,యోగేశ్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్‌లో ఇటీవల మరణించిన కోడం రాజవ్వ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి, బాధిత కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గుడిసె దేవరాజు, దత్తు, రవి తదితరులు ఉన్నారు.

## టిబీ చాంపియన్స్‌కు శిక్షణా తరగతులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పీహెచ్సీలో టీబీ చాంపియన్ శిక్షణ తరగతులు నిర్వహించారు.సబ్ సెంటర్ కు ఇద్దరు చొప్పున మొత్తం 22 మందిని టీబీ చాంపియన్లుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ స్నేహ మాట్లాడుతూ టీబీ చాంపియన్స్ అనగా గతంలో టీబీ వ్యాధి సోకి చికిత్సను విజయవంతంగా పూర్తి చేసుకొని వ్యాధి నుండి నయమైన వారని,ఈ కార్యక్రమము ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో,టీబీ అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించడం జరిగిందని,టీబీ వ్యాధి లక్షణాలు టీవీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు వివిధ స్థాయిలలో చేపట్టి,వీరి ద్వారా ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో వీరికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,ప్రజలకు గ్రామ సభలలో,సానిటేషన్ సమావేశాలలో, అంగన్వాడీలో జరిగే విహెచ్ యొన్ డి సమావేశాలలో పాల్గొనె ప్రజలకు వీరి ద్వారా టీబీ వ్యాధి గురించి తెలిపి ప్రజలను చైతన్యపరచి సమాజంలో టీబీని నిర్మూలించాలనే లక్ష్యంతో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్,డాక్టర్ రేఖ,డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఇంప్లిమెంటేషన్ లీడ్ అధికారి వాసవాచారి, శ్రీనివాస్,వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పకడ్బందీగా సేకరించాలి

**- మండల ప్రత్యేక అధికారి వినోద్**

**సూర్య బోయినపల్లి**



మండలంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో సంపూర్ణ వివరాలు సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు మండల ప్రత్యేక అధికారి వినోద్ తెలిపారు. బోయినపల్లి మండలంలో మొత్తం 6976 దరఖాస్తులు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లకు వచ్చినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక యాప్ ద్వారా సేకరించే డేటా ప్రతి అంశాన్ని పక్కాగా సేకరణ జరుగుతున్నట్టు పేర్కొన్నారు. తడగొండలో కార్యదర్శి సుమలత ఆధ్వర్యంలో ఇందిరమ్మలకు 449 దరఖాస్తులు రాగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో, వారి ఆర్థిక పరిస్థితి గతులు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ఎంపీ ఓ శ్రీధర్, కార్యదర్శి సుమలత, కారోబార్ బాబు తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**






ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణంలో సుతారీలు, సెంట్రింగ్ కార్మికులు,ప్లంబర్లు,ఎలెక్ట్రిసియన్లు, పేయింటర్,మార్బుల్ కార్మికులు,ట్రాక్టర్ లేబర్, వడ్డెర మొదలగు వేలాది కార్మికులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో భవన నిర్మాణంలో పనిచేస్తున్నార ని వారి చేతి వేళ్ళు అరిగి ఆన్లైన్ లో థంబ్ సిస్టం రానందున ప్రభుత్వం థంబ్ సిస్టంను రద్దు చేయాలని,ఆన్లైన్‌ను వెంటనే పునరుద్ధరణ చేసి నూతన లేబర్ కార్డులను పెండింగ్ ఫైల్స్ ను క్లియర్ చేయాలని,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎసిఎల్,డిసిఎల్‌లను నియమించేలా



ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అర్హులైన కార్మికులందరికీ కనీస సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి,జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, దుంద్రపెల్లి రవీందర్, శ్రీరాముల నర్సయ్య,కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## బోయినపల్లి లో వాహనల తనిఖీ

**- ఎం వి ఓ వంశీధర్**

**సూర్య బోయినపల్లి**



మండలంలో శుక్రవారం వాహనాల తనిఖీలో భాగంగా టాక్స్, ఫిట్నెస్ పర్మిట్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లో అప్పగించమని జిల్లా మోటర్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ తెలిపారు.ఇకముందు టాక్స్, వాహనాలకు సంబంధించి అన్ని కాగితలు లోడ్ పర్మిషన్ పాత్రలు వాహనం వెంట పెట్టుకోవాలని పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచచ్చరించారు.జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ వెంట సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్ ఉన్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచాలి

**- మండల వ్యవసాయ అధికారి సందీప్**

**సూర్య కోనరావుపేట**



ఫర్టిలైజర్ దుకాణాల్లో రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులను డీలర్లు నిల్వ ఉంచాలని అన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అందుబాటులో ఎరువులు ఉండాలన్నారు. ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అని పేర్కొన్నారు.

## నంబర్ ప్లేటు లేని వాహనాలపై కఠిన చర్యలు తప్పవు ఎస్సై గణేష్

**సూర్య ముస్తాబాద్**



నంబర్ ప్లేట్లు లేని వాహనాలను నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని ముస్తాబాద్ ఎస్సై గణేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపినచో మైనర్,వాహన యజమాని పై కఠిన చర్యలు,కేసులు నమోదు చేస్తామని,సీసీ కెమెరాలతో నేరాల సంఖ్య తగ్గించవచ్చని,ప్రతి గ్రామ గ్రామాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎవరైనా దాతలు ముందుకు వస్తే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి అని అన్నారు.

## బస్ స్టేషన్ పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలి

**- ఈడి ఖుష్రుషా ఖాన్**

**సూర్య, హుజురాబాద్**

ఆర్టీసీ బస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, దాని పట్ల అధికారులు, సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రుషా ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన హుజురాబాద్ ఆర్టీసీ బస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



బస్టాండ్ నిర్వహణ, ప్రయాణికుల మరుగుదొడ్ల నిర్వహణ, ప్రయాణికుల కోసం ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించి అధికారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసుల వివరాలు తెలిపే చార్టుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రయాణికులే మనకు ముఖ్యమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఈ. కృష్ణ, బస్ స్టేషన్ మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,000 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు డిసెంబర్ 16, 17 తేదీల్లో మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ పెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు జిల్లా విద్యాధికారికి ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు ఇందూరి సులోచన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలౌతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదు. పైగా రాగి జావ పోయాలి. బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి



చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా? కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నామన్నారు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారు. అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలి. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లకు సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలి. గుడ్లకు అదనం బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్ల కు సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయాలి. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలి. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి. రాష్ట్రమంతటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500/- లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ను ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. కావున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.10,000/-లు వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి. లేని ఎడల డిశెంబర్ 1 నుండి పిల్లలకు గుడ్లు పెట్టడం బంద్ పెడతాం. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలికిచ్చే మెనూ చార్జీలు పెంచాలి. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటాచారి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## మతం మారిన వారి రిజర్వేషన్లు తొలగించాలి

**- తహసిల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు, గ్రామాలలో మతం మారిన వారిని గుర్తించి, విచారణ జరిపి వారి రిజర్వేషన్లు తొలగించాలని కోరుతూ రాయికల్ తహసిల్దార్ ఎమ్మే ఖయ్యూం కు రాయికల్ బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాయికల్ మండలంలో వివిధ గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలు మతం మార్చుకొని, మరల ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్లు పొందుతున్నారని, అట్టి కుటుంబాలపై వెంటనే విచారణ చేసి, మతం మారిన కుటుంబాల ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తొలగించాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ డిమాండ్ చేస్తు న్నదని అన్నారు. మండలంలోని గిరిజన గ్రామమైన జగన్నాథ్ పూర్ గ్రామంలో నూటికి 50 శాతం గిరిజన ప్రజలు మతం మార్చుకున్నట్టు సమాచారం వచ్చినదని, ఇట్టి సమాచారం తహసిల్దార్‌కి వివరించడం జరిగిం దని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరిట చేసిన సర్వేలు మతం మార్చుకున్న ఎస్సీ ఎస్టీల వివరాలు తప్పుగా నమోదు చేశారని, వెంటనే వాటిని పరిశీలించి నిజమైన దళిత గిరిజనులకి రిజర్వేషన్ల ఫలాలు చెందాలని తహసిల్దార్‌ను కోరారు. గిరిజన గ్రామమైన జగనాథ్ పూర్ లో రెండు చర్చిలు అక్రమ కట్టడాలుగా నిర్మాణం చేయడం జరిగిందని, వాటిని తొలగించాలని తహసిల్దార్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్, సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుంబోజి రవి, కిసాన్ మోర్చ నాయకులు కుర్మ మల్లారెడ్డి, సాయిరాజ్, ఐటీ సెల్ కన్వీనర్‌లు మోత్కూరు శ్రీనివాస్, కిషోర్, సీనియర్ నాయకులు గాజెంగి అశోక్, మచ్చ నారాయణ, ఆశన్న, భూమేశ్, శంకరయ్య, ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వెన్నెముక బాధితులకు

## వీల్ చైర్ అందజేసిన ఆదరణ సేవా సమితి

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా మండలం ఇబ్రహీం పట్నం గ్రామం ఎర్రాపూర్ తండా లోని గత కొన్ని రోజులుగా వెన్నెముక విరిగిపోయి మంచానికే పరిమితమైనటు వంటి రాజు అనే నిరుపేద కుటుంబా నికి చెందిన వ్యక్తికి ఆదరణ సేవా సమితి అధ్యక్షులను సంప్రదించగా వారు ఈ రోజు వారికి వీలు చేరు మరియు మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు కర్రపావని రవి మాట్లాడుతూ ఆధరణ సేవా సమితి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు సహాయం అందించడం ముఖ్యంగా జిల్లాలతో సంబంధం లేకుండా జగిత్యాల జిల్లా వరకు వచ్చి నిరుపేద అయినటువంటి రాజుకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ముఖ్యంగా 26 సంవత్సరాలు ఉన్నటువంటి రాజుకు తండ్రి లేరు తల్లి తన మంచి చెడు చూసుకుంటూ తన కోసమే ఇంట్లోనే ఉంటున్నారు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పెన్షన్ రావట్లేదు కావున ప్రభుత్వం ఇటువంటి వారిని స్పెషల్ కేసుగా నమోదు చేసి పెన్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. రాజుకు ఇంకా ఎవరైనా సహా యం అందించాలనుకుంటే ఆదరణ సేవాసమితిని సంప్రదించ వలసిందిగా వారు తెలియజేశారు. డబ్బు ఉండి కూడా సమయం ఇవ్వలేని వారు ఎంతో మంది ఒక మాట ద్వారా అడగగానే ఆర్థిక సహాయం అందించి ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్నటువంటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆదరణ సేవా సమితి చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే పర్యావరణానికి కాలుష్యం కలగకుండా నివారించే విధంగా ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నామని ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి రవి సభ్యులు అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ధర్మపురి కోర్టు జడ్జి

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నర్సింహ స్వామివారిని ధర్మపురి కోర్టు జడ్జి పి. శ్యామ్ సుందర్ కుటుంబ సమ్మేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి



అర్చనాదికాలు జరిపించి తీర్థ ప్రసాదాలు స్వామి వారి ఆశీర్వచనాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ గేమ్స్ నందు జడ్పీహెచ్ఎస్ వర్షికొండ విద్యార్థుల ప్రతిభ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం సీఎం మండలస్థాయి పోటీలలో వర్షకొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారు. ఇందులో భాగంగా జూనియర్ బాలురవాలీబాల్ అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానం కనపరచగా అండర్ 14 బాలికల విభాగంలో కోకో కబడ్డీ విభాగాలను ద్వితీయ స్థానం సంపాదించారు. కబడ్డీ వాలీబాల్ షాట్ పుట్ కోకో విభాగాలను పలువురు విద్యార్థులు మండల స్థాయి నుండి ఈనెల 16న జగిత్యాలలో జరగబోయే పోటీలలో జిల్లాస్థాయి సీఎం కప్పు పోటీలలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా వర్ష కుండ జడ్పిహెచ్ఎస్ ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా పత్తి కొనుగోళ్ళు

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పత్తి కొనుగోళ్ళు అక్రమంగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేని దళారులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పత్తి కొనుగోలు చేస్తున్నారు. గతంలో దళారులు పత్తి కొనుగోళ్లలో తూకంలో మోసానికి పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయి. మండలంలోని తాళ్ళ ధర్మారం కు చెందిన ఓ వ్యాపారి అక్రమ పత్తి వ్యాపారానికి తెర లేపినట్టు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో ఈ దళారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తన వద్ద పని చేసే హమాలీలతో రైతుల ఇండ్ల వద్ద తూకం వేయిస్తూ కొనుగోళ్ళు జరుపుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఒకవేళ తూకంలో మోసానికి పాల్పడితే రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## పేరిణి నాట్య ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ శాస్త్రీయ నృత్యమైన పేరిణి నాట్య అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు స్థానిక కోరుట్ల పట్టణంలో భాష సాంస్కృతిక శాఖ మరియు శ్రీ వేంకటేశ్వర పిన్నంశెట్టి కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో 20 రోజుల ఉచిత పేరిణి నాట్య శిక్షణ శిబిరం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల పేరిణి అధ్యాపకులు పేరిణి సంతోష్, శ్రీ వేంకటే శ్వర పిన్నంశెట్టి కళాక్షేత్రం నాట్యాచార్యులు మధు, సూర్య గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు, వాయిద్య బృందం పాల్గొన్నారు.

## విధుల్లో ఉండి డ్యాన్స్ చేసిన నర్స్ లపై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసు పత్రిలో విధి నిర్వహణలో ఉన్న హెడ్ నర్స్, సిస్టర్స్ ఓ మతానికి చెందిన పాటలు పెట్టుకుని డాన్సులు కోలాటం ఆడారని వారిపై చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవా రం డి ఎం ఈకి ఫిర్యాదు చేశారు. ఉద్యోగ విధి నిర్వహణ మరిచి ప్రార్థన చేయడం ఆ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు వ్యాధిగ్రస్తులకు ఇబ్బంది కలిగే విధంగా అరవడం ఇలా డ్యూటీలో ఉండి కూడా ఇలా చేయడం తగ దన్నారు. ఈ విధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయమై తగిన ఆధారాలతో ఫోటోలతో వీడియోలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేని అరుణ్ కుమార్, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర ఉపాధ్య క్షులు తౌటు రామచంద్రం, కార్యదర్శి అడ్లగట్ట పరంధాం పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలాన్ని పేదలకు అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్‌లో శుక్రవారం పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు (?72,01,052) 72 లక్షల 1 వెయ్యి 52 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్ధిదారులకు 1.54 కోట్ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని తెలిపారు. జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి వినలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చెల్లింపులో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానం

**- 91 శాతం రైతులకు చెల్లింపులు అందజేత**

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రైతులకు దాన్యం కొనుగోళ్ళ చెల్లింపులో ప్రథమ స్థానంలో ఉందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోఇప్పటివరకు 2 లక్షల 40 వేల 451 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు . ఇందులో సన్న రకం 1 లక్ష,79 వేల 598 మెట్రిక్ టన్నులు, అలాగే 60 వేల82 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం వరి దాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 555 కోట్ల 80 లక్షల రూపాయలు వరి ధాన్యం కొనుగోలు చేయగా అందులో 508 కోట్ల 91 లక్షల రూపాయలు 91% రైతులకు చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. రైతులకు 75 కోట్ల 82 లక్షల బోనస్ రాగా 63 కోట్ల 52 లక్షల రూపాయల 94 వేల రూపాయలు అనగా 83% చెల్లింపు జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి.రాజేందర్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు సకల సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పిల్లల సౌకర్యార్థం బోర్వెల్ మంజూరు చేయగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్‌తో కలిసి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్‌లు బోర్వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, ఎంఈఓ మహేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార, శాస్త్రీయ విద్యను అమలు చేస్తున్నామన్నామని, సుశిక్షితులు, అనుభవం, అంకితభావం కలిగిన అధ్యాపకులతో పిల్లలకు ఉచిత గుణాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ ఉచిత సౌకర్యాలను వినియోగించుకోవాలని వారు కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊశన్నపల్లి పాఠశాల పిల్లల్ని చదువు, ఆటపాటలతో పాటు అన్ని అంశాల్లో అద్భుతంగా తయారు చేస్తున్నామన్నారు. ఊశన్నపల్లి గ్రామంలోని తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా ఉచిత నాణ్యమైన విద్యను అందించే ఊషన్న పల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి,పాఠశాల చైర్ పర్సన్ పెండ్లి సరూప, నాయకులు మసుకు మధుకర్, కూస సతీష్, నేదురు రమేష్, అనుముల రాజిరెడ్డి,రాన వేన రవీందర్, అంబాల రాజేందర్, కొనుకటి శ్రీకాంత్, మణికంఠ, రమేష్, సంపత్ ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, గ్రామస్తులు, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఎంపీడీవో లలిత**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి అని ఎంపీడీవో జీ లలిత అన్నారు. శుక్రవారం మండలంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి సర్వేయర్లు ఇండ్ల సర్వే కి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు వారి యొక్క భూమి యొక్క పత్రాలు మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను వారికి ఇచ్చి సహకరించాలని కోరారు. దరఖాస్తుదారుల ప్రతి ఇంటికి వచ్చి సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, రామ్మోహన్, జంజర్ల అమల, ఆమీన భాను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో గంగయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన నిరుపేదల ను పక్కాగా గుర్తించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆది వరహస్వామిని దర్శించుకోవడం నా అదృష్టం

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్ వేణు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహస్వామిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బి.రాజేంద్రతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాంతారెడ్డి అదనపు కలెక్టర్ వేణు, జిల్లా సరఫరాల శాఖ అధికారి బి రాజేందర్ లకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతారెడ్డి శాలువతో సత్కరించారు. ఆలయ పూజారి రామాంజనేయ స్వామి వారి వద్ద పూజలు చేయించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివారహస్వామి పెద్దపెల్లి జిల్లాలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని ఇక్కడి ప్రజలు చాలా అదృష్టవంతులని ఆయన అన్నారు. అలాగే ఆదివారా స్వామి వివరాలను ఈవో కాంత రెడ్డి నీ అడిగేది తెలుసుకున్నారు. ఆయన వెంట డిటి రాజేందర్, కోలేటి వేణులతో పాటు ఉన్నారు.

## రొంపకుంట ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పెస్టివల్

**సూర్య సెంటినరీ కాలనీ**



మండలంలోని రొంపికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తీసుకొని వచ్చిన రక రకాల ఆహార పదార్థాలు అమ్మకానికి ఉంచగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు వాటిని ఆసక్తి గా తిలకించడం తో పాటు వాటి రుచిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల ఆహార పదార్థాల పట్ల అవగాహనతోపాటు, గణిత భావనలు, అమ్మడం, కొనడం వంటి వ్యాపార భావనలు, కమ్యూనికేషన్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం తో పాల్గొన్నారని మంచి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తెచ్చిన వారికి ప్రత్యేక బహుమతులతో అభినందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవత, సంతోష్, వనిత మరియు పోషకులు పాల్గొన్నారు.

## గట్ల చంద్రయ్య స్మారకార్థం విద్యార్థులకు అన్నదానం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంథని పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికా టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య - విష్ణువర్ధన్, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తమ తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలి స్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు, ఝాన్సి, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత, అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ను తిలకించిన జిల్లా కలెక్టర్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడికి ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు నిర్వ హించిన సైన్స్ ఫెయిర్ ను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తిలకించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యా ర్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యా ర్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారాన్ని భోజనంగా అందించాలని, ఎటు వంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల సందర్శన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనం తరం రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - పెద్దపల్లి రౌడీ షీటర్స్‌కు రామగుండం సీపీ శ్రీనివాస్ కౌన్సెలింగ్

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

రౌడీ షీటర్స్ ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న ఆక్ట్‌ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్స్‌లో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్‌లలో మార్పులో భాగంగా మానవీయ కోణంతో FOR BETTER LIFE అనే నినాదం తో రౌడీ షీటర్స్ లో మార్పు కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఒక అవకాశం ఇస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచుకోకూడదని అన్నారు. నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలి అని, నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన, ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు



పడుతుందని తెలిపారు. రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగిందని అన్నారు. గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన, కొని సరఫరా చేసిన, అక్రమ రవాణా చేసిన, తాగిన, నిల్వ ఉంచిన, ప్రలోభాలకు గురై భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం చేయడం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అలాగే పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరి కదలికలు, చర్యలు మాకు తెలిసిపోతాయాన్నారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని, నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి రౌడి షీట్ ఓపెన్ తరువాత నుండి ఎప్పటి వరకు మీ యొక్క ప్రవర్తన కదలికలు తెలుసుకొని రికార్డ్స్ పరిశిలించి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి

## - ఏడాదిలో అభివృద్ధి చేయలేని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే

## - పాత్రికేయుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420, చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజ గృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన క్రమంలో ఓ మీడియా అడిగిన ప్రశ్నకు ఎవడు చెప్పాడంటూ సమాధానం ఇచ్చాడని, ఇదేనా చదువుకున్న వ్యక్తి సంస్కారం అని ఆయన అన్నారు. మంథని



ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ చదువురాని నాయకుడి మూలంగా మంథని అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎద్దేవా చేశారని, కానీ ఉన్నత చదువులు చదివాడని గొప్పలు చెప్పే మంథని ఎమ్మెల్యే సంస్కారం గురించి ఆలోచన చేయాలన్నారు. గత 40 ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూ చేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ. 4కోట్ల నిధులు మంజూరీ చేయలేక పోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఏడాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ధి పనిచేయాలని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని, పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఘనంగా విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



శుక్రవారం రోజున అభిమాన సినీ హీరో విక్టరీ వెంకటేష్ జన్మదిన పుర స్కరించుకొని విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ స్థానిక గోదావరిఖనిలోని బస్టాండు, చౌరస్తా, మాతంగి కాంప్లెక్స్ ఏరియాలలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అభిమానులు క్రీస్తు శేషులు బూడిద రాజేషు వల్ల పిల్లలతో కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు మహమ్మద్ రఫీ, ఆలకుంట రాజేందర్, చిప్పకుర్తి రాజు, గరిగంటి కుమార్, కిషోర్, పారుపల్లి వెంకటేష్, ఉప్పుల వెంకటేష్, మాద రమేష్, అనవేని వేణు, జడల రవి, పందిళ్ళ సంతోష్, జూపాక శ్రీకర్, కాంపెల్లి అనిల్, సంజయ్ తాండి, కాల్వల విశాల్, లక్కం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన బూతు కమిటీల ఏర్పాటు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు శుక్ర వారం బిజెవై ఎం మండల అధ్యక్షుడు మల్యాల మారుతి తెలిపారు. బూతు అధ్యక్షులుగా సిరికొండ 50,51,52,53,54 బూ తుల్లో ముంజ వెంకటేష్, తెడ్డు మహేష్, సిరిమల్లె రాజ శేఖర్, ఓజ్జల రాకేష్, చిన్న రాజం, గంబీర్ పూర్ 77,78,79 బూతుల్లో జవ్వాజి రఘు, జవ్వాజి లింగ మూర్తి, కమటం అంజయ్య, పెగ్గెర్ల 65, 66 బూతుల్లో చీర్ణం శ్రీకాంత్, తేలు అణుదీప్, ఊటు పల్లి 67 బూతులో బల్గం రవి లను నియమించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, కాసోజీ ప్రతాప్, జలంధర్ ఉన్నారు.

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో శుక్ర వారం బిజెపి నాయకుల ఆద్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గో రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో రైతులను ఇబ్బంది పెడుతున్న సందర్భంలో నిన్న లాగచర్ల లో రైతును బేడీలు వేసి తీసుకు వచ్చిన ఘటన ఈ రాష్ట్ర ప్రభుత్వం కు చిగ్గుచేటని అన్నారు. ఆనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన ఘనత కె సి ఆర్‌కు దక్కితే, నేడు రేవంత్ రెడ్డి కి దక్కిందని అన్నారు. బేషరతుగా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, మల్యాల మారుతి, కాశోజి ప్రతాప్, తెడ్డు మహేష్, బద్రి సత్యం, నారాయణ రెడ్డి, కథలపురం మహేష్, శాంత రాం, శ్రీకాంత్, అద్వానీ, భూమేష్, ప్రమోద్, రాజం, కల్లెడ ప్రసాద్, నరేష్, సాయి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొంగోని భూమా గౌడ్ భార్య భాగ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్ర వారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి, నాయకులు బాపురపు నర్సయ్య, దివాకర్ రెడ్డి, షకీర్, నరసింహారెడ్డి, కడకుంట్ల నరేష్, తలారి రాజేష్, చింతలపల్లి గంగారెడ్డి, గుండేటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ గ్రీన్ వుడ్ విద్యార్థులు

**సూర్య, రాయికల్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా రాయికల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ అర్బన్ లెవెల్ క్రీడలలో శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ రాయికల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 18 సీనియర్ బాయ్స్ వాలీబాల్ లో ప్రథమ బహుమతి, సీనియర్ గర్ల్స్ వాలీబాల్ ద్వితీయ బహుమతి, సీనియర్ బాయ్స్ కోకో ప్రథమ బహుమతి, లాంగ్ జంప్ లో మిడిదొడ్డి మహిత ప్రథమ బహుమతి, లాంగ్ జంప్ రెండో బహుమతి, షార్ట్ పుట్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో మొదటి బహుమతి మొత్తం మూడు విభాగాలలో జోగుల నక్షత్ర, 100 మీటర్స్ రన్నింగ్ మొదటి బహుమతి జోగుల నక్షత్ర, 200 మీటర్స్ రన్నింగ్ బాయ్స్ లో రెండో బహుమతి జాప ఆశ్రిత్, 400 మీటర్స్ బాయ్స్ రెండో బహుమతి కొక్కెర హర్షవర్ధన్, లాంగ్ జంప్ సీనియర్ బాయ్స్ కన్సోలేషన్ బోడుగం రిషింద్ర, 100 మీటర్స్ సీనియర్ గర్ల్స్ కన్సోలేషన్, 200 మీటర్స్ సీనియర్ గర్ల్స్ కన్సోలేషన్ మిడిదొడ్డి మహిత లు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కాగ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, యజ్ఞశ్రీ, కాకర శ్రీనివాస్ రెడ్డి, అనిత, రాజేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అభినందించారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కొండపాక ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం సందర్శించింది. గత సంవత్సరం ఆరోగ్యం కేంద్రం అసెస్ మెంట్ క్రింద ఎంపికావడం జరిగింది. అందులో భాగంగా కేంద్ర వైద్యుల బృందం శమబనో, భరత్ కుమారులు రాగా జిల్లా ఉప వైద్యాధికారి చందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వరుణ లు ఘన స్వాగతం పలికారు. ఆరోగ్య ప్రమాణాల ప్రకారం కొనసాగుతుందని సమావేశం నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం అంబులెన్సు సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను



సమకూర్చిందన్నారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిం దని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, పోలు రమేశ్, ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎన్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ,సమాజ స్థాపన కోసం,దోపిడీకి గురవుతున్న వర్గాలకు అండగా సీపీఐ ఉంటుంది

**- సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి - సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత దేశంలో సమ సమాజ స్థాపన కోసం,అన్ని రంగాల్లో పనిచేస్తూ దోపిడీకి గురవుతున్న వర్గాలకు నిరంతరం సీపీఐ అండగా ఉంటుందని, సీపీఐ శత జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుటకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ఎల్.ఐ.సి యెజెంట్ల సంఘం కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యుల మరియు గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు ముఖ్య అతిథి గా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని



వర్గాల ప్రజలకు అండగా ఉండాలని సంకల్పంతో, దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా మార్క్సిజం సిద్ధాంత పునాదులపై భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించినదని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కూడా కీలకమైందని,దేశంలోని అనేక సంస్థానాలలో ప్రజలను పెట్టి చాకిరీ చేయించడాన్ని, బానిసత్వానికి వ్యతిరేకంగా ఆయా ఆయా సంస్థానాల పాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందని, అలాంటి సీపీఐ పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో గ్రామ శాఖ నుండి ఢిల్లీ స్థాయి వరకు పార్టీ జెండాలు ఎగురవేయాలని,పండగ వాతావరణం లో ఉత్సవాలు జరుపుకోవాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్, బొయిని అశోక్,అందె స్వామి, గూడెం లక్ష్మీ, టేకుమల్ల సమ్మయ్య, బత్తుల బాబు, కసిరెడ్డి సురేందర్ రెడ్డి తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు,శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో

# ఘనంగా ముగిసిన సి.ఎం కప్ మండల స్థాయి పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

క్రీడల వలన విద్యార్థులకు ఉల్లాసంతో పాటు చాలా విజయావకాశాలు ఉంటాయని కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి అబ్దుల్ అజీమ్, ఇతర ప్రతినిధి లతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ గత రెండు రోజులుగా నిర్వహిస్తున టువంటి సి.ఎం కప్ మండల స్థాయి పోటీల ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడమే కాకుండా సరిపడే నిదులు కేటాయిస్తు యిస్తు ప్రతి పార్లమెంట్ నియోజక క వర్గ పరిదిలో క్రీడా విశ్వవిద్యాలయాల ఏర్పాటుకై కృసి చేస్తున్నారని త్వరలో హైద్రాబాద్ కేంద్రంగా ఆ క్రీడా విశ్వనగరాన్ని త్వరలో ప్రారంభించడం తెలంగాణకు గొప్ప గర్వకారణమని కొనియాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి, క్రీడారంగానికి చేయూతనివ్వడం, క్రీడాకారులకు అన్ని రకాలుగా వనరులను అందిస్తు వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తిస్తు ప్రోత్సాహించడం చాలా గర్వించదగ్గ విషయమని, విద్యార్థులందరు క్రీడా స్ఫూర్తి పెంపొందించుకొని మెరుగుపరుచుకోవాలని సూచించారు.




అదే విదంగా గెలుపొందిన విద్యార్థులకు శుభాబినందనలు తెలియజేశారు. మండల విద్యాధి కారి అబ్దుల్ హజీమ్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సే ప్రధానమని, వారి అభివృద్ధికై అన్ని రకాలుగా వనరులను కల్పించడం జరుగుతు ందని వీటిని వారు సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉపాది అవకాశాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. క్రీడారంగానికి వెన్నంటు ఉంటు సహకరిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలియ జేశారు. విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాధమిక దశనుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అందుకు తగిన వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇస్తు విద్యార్థుల భవిష్యత్తుకై ప్రణాళికను రూపొందించడం చాలా ఆదర్శనీ యమని కొనియాడరు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి క్రీడల క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శిస్తు చదువులు నిర్లక్ష్యం చేయకుండా చేయకుండా ముందుకు సాగి పలు సంస్థల్లో వెలువడుతున్న ఉపాది అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఏకాగ్రతతో విజయాలను చాలా సులభంగా నమోదు చేయవచ్చని గుర్తు చేస్తు క్రీడా రంగ అభివృద్ధికై తోడ్పాటునందిస్తున్న సూడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డికి అంకిత భావంతో సమయన్వయపరుస్తన్న అబ్దుల్ హజీమ్ కి,వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ పోటీలలో (అథ్లెటిక్స్, యోగా, కబడ్డి, వాలీబాల్, ఖోఖో) 300 మంది బాలురు పాల్గొన్నారని చెప్పారు. అత్యుత్తమంగా ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతులమీదుగా అందజేశారు. **వివిధ పోటీల విజేతలు:** బాలురు:ఖోఖో: కొత్తపల్లి మొదటి స్థానం, చింతకుంట రెండవస్థానం, వాలీబాల్: కొత్తపల్లి మొదటి స్థానం %ఁ% ఎలగందుల రెండవ స్థానం....కబడ్డీ: కొత్తపల్లి మొదటి స్థానం %ఁ% మల్కాపూర్ రెండవ స్థానం....మండల స్థాయిలో గెలుపొందిన వారికి ఈ నెల 16వ తేదీ నుండి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిన్నె లక్ష్మణ్, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఎ. శ్రీనివాస్, పెటా అధ్యక్షులు, పి.డీ లు హరీష్, రమణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల విధ్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు క్షేత్ర పర్యట నలో భాగంగా డిసెంబర్ 13 రోజున భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపా ద్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 7వతరగతి చదువుతున్న 200 మంది విధ్యార్థులు భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని ప్రత్యక్షంగా చూసి వివిధ రకాల పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాలను కలియ తిరుగుతూ... పొలం దున్నటం, వరి నాటు వేయడం, పంట పొలాలకు నీటిని అందించే విధానాలు అక్కడి రైతులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలో చిన్నారులు స్వయంగా వరి నాట్లు వేసి, పంట పొలాలకు నిరందించి రైతన్న పడే కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనను ఉద్దేశించి పారమిత పాఠశాలల ఛైర్మన్ డా:ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అలా మనందరికి అన్నం పెట్టె రైతు యొక్క కష్ట సుఖాలు చిన్నతనం నుండే తెలుసుకొని రైతు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేలా వివరించడం హర్షించదగిన శుభ పరిణామం అని విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థు లకు మానసికోల్లాసానికి విషయ పరిజ్ఞానానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇట్టి క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# టీయూజెడబ్ల్యూ జిల్లాకార్యవర్గ సభ్యున్ని సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా టీయూజేడబ్ల్యూ జిల్లా ఈసీ తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ టీయూజెడబ్ల్యూ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. శుక్రవారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ మెంబర్ గా ఘన విజయం సాధించడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలానికి చెందిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు,మండల విలేకరులతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆర్ ఎం ను కలిసిన జెఎసి నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు నిర్మించబడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించి ఆవిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల క్రితం మహనీయుల విగ్రహాలను నెలకోల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై ఆర్ఎం బి రాజు స్పందిస్తూ మా పై అధికారులతో మాట్లాడి అవిష్కరణకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, మాతంగి లక్ష్మన్ అంబాల సతీష్ కన్నం లక్ష్మన్ కోమ్ము సంపత్ సముద్రాల మల్లేశం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య

## - బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన - కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య

## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చిట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను



కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ గారు పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.... వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు. వలస కార్మికులు పొట్ట కోటి కోసం స్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీ లలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతో పాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టిల్లో పని చేయడం సరికాదన్నారు. వారికి బంగారు భవిష్యత్తు ఉండాలని యజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని పాఠశాలలు ప్రారంభించామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో ప్రైవేటు పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారు వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి



టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తాం అని సిపి తెలిపారు. విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నాను అని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, బసంత్ నగర్ ఎస్సై స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వములవాడ**



క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 36 వ ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా జెండా ఆవిష్కరించి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నూకలమర్రి గ్రామంలో నిర్వహించడం అభినందనీయమన్నారు .. మన ప్రాంతంలో కబడ్డీ,వాలీబాల్ అంటే నూకలమర్రి సనుగుల రుద్రంగి గ్రామాలు గుర్తొస్తాయని అన్నారు. .క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.. గతంలో చిన్ననాడు రుద్రంగిలో జరిగిన కబడ్డీ పోటీలలో లైన్ పోసే వాడినని ఆనాటి రోజులు గుర్తు చేసుకున్నా రు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.. సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. రాజకీ యాలకు అతీతంగా అందరూ పాల్గొనే వేదికలుగా క్రీడా పోటీలు నిలుస్తా యని తెలిపారు ..రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీలకు సహకారాలు అందిస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు వికాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముసుకు మల్లారెడ్డి బొడ్డు రాములు తది తరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా ఫ్రైడే డ్రై డే..

## - ఫోటోలు దిగుడు ప్రెస్ కు పంపుడు - అవగాహన చేసేది లేదు.. వార్డులు సందర్శించేది లేదు..

**సూర్య మెట్‌పల్లి:-**

రోగకారక దోమల నివారణకు, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో పంచాయతీరాజ్, పట్టణాల్లో పురపాలక శాఖ... ప్రజల భాగస్వామ్యంతో కలసి పనిచేయాలని సూచించింది. ఆ రోజున నీటి నిల్వలు ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, టైర్లు, వృథాగా పారవేసిన ప్లాస్టిక్ కుండీలు, ఇతర గృహోపక రణాలను శుభ్రం చేసుకోవాలని సూచించింది ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రారం భించి. ఆయా జిల్లాల కలెక్టర్లకు ఈ కార్యక్రమ న్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ మున్సిపల్ లలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి వార్డు లలో ప్రతి శుక్రవారం పర్యటిస్తూ హెల్త్ ఆఫీసర్ల తో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్



కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ కార్యక్రమం మెట్‌పల్లి మున్సిపల్ లో నామమ త్రంగా కొనసాగుతుంది. మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వారంలో ప్రతి శుక్రవారం ఓ వార్డును ఎపిక చేసి ఒక చోట నిలబడి మున్సిపల్ సిబ్బందితో చెత్త తీయించి, డ్రైనేజీలో బ్లీచింగ్ చల్లించి పరిశీలిస్తున్నట్టు ఫోటోలు తీయించుకొని ప్రెస్ కు పంపుతున్నాడు తప్ప వార్డులలో తిరిగేది లేదు, హెల్త్ సిబ్బందితో అవగాహన కల్పించేది లేదని పలు వార్డుల ప్రజలు అంటున్నారు. అసలే చలికాలం దోమల బెడద ఎక్కువగా ఉన్నదని పలు వార్డులలో మురికిగుంటలు ఉన్నాయని ఆ చోట దోమలు వృద్ధి చెంది వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఫోటోల కోసం చేయకుండా మున్సిపల్ కమిషనర్ వార్డులను సందర్శిస్తూ హెల్త్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పలు వార్డులలో ఉన్న మురికి గుంటలను పూడ్చి వేయించి దోమల వ్యాప్తిని అరికట్టడానికి బ్లీచింగ్ చల్లించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని పలు వార్డుల ప్రజలు కోరుతున్నారు.

# టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

**సూర్య వేములవాడ**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు వేములవాడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అల్లం నారాయణ ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రమేష్, కృషా రెడ్డి, గంగాధర్, రాజేందర్, హరీష్, ఫహాద్ పాషా,ముషాహిద్, జింక శ్రీధం , సొహెల్ ,బాలాజీ, నవీన్ ,జునైద్ లతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణానికి చెందినటువంటి సోమినేని మౌనిక (30) శు క్రవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలలో కెళితే మృతురాలు మౌనిక గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధప డుతోంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కడుపునొప్పి భరించలేక చీరతో ఫ్యాన్ కు ఊరేసుకుంది. మృతురాలి తండ్రి ఫోన్శెట్టి తిరుపతి ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసి విచారణ చేపదుతున్నట్లు సీఐ బి వీర ప్రసాద్ తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య - మానకొండూర్ :**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్ర ులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం చెక్కులతో పాటు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పంపిణీ చేశారు.మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మందికి కళ్యాణ్ లక్ష్మి చెక్కులు, 53 మందికి ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సత్యనారాయణ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు సంవత్సరాలు గడిచినా కూడా గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాలేదని ఎమ్మెల్యే తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు నుంచి మూడు నెలల్లోనే లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆరోగ్యశ్రీ పథకంలో మరికొన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ లోకి వర్తించే విధంగా చేర్చడం జరిగిందన్నారు. మధ్యలో దళారుల వ్యవస్థ ఉండకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ చేసిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద కొంత వరకే డబ్బుల సహాయం అందుతుందని, హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే పది లక్షల వరకు ఎల్ఓసిలు ఇవ్వచ్చని దానిని పేద,మధ్యతరగతి ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ వరలక్ష్మి,డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు,రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మహిళ మండలి అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, నాయకులు,చాలిగంటి సంపత్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,గసికంటి సంపత్, సాయిరి దేవయ్య,కొంద్ర సురేష్,బుర్ర శ్రీధర్ గౌడ్,బందెల మహేందర్, రామగిరి సంతోష్,తదితరులు ఉన్నారు.

# తన భూమికి తోవ పరిష్కారం కాలేదని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రాయికల్**

మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప రాజలింగం(63) అనే వ్యక్తి తన భూమి త్రోవ్వ విషయం పరిష్కారం అవ్వట్లేదనే మనస్థాపంతో, అదే భూమి వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు. మృతుని భార్య ఇప్ప కనుకవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఓసిపి-3 లో ఘనంగా 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 ఉపరితల గని నందు సింగరేణి స్థాయి 55 వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 09 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా పోగ్రాం కన్వీనర్, ఎక్స్ప్లోసివ్స్, క్వాలిటీ మేనేజ్మెంట్ ఆర్జీ రీజియన్ జిఎం బి.బైద్యా, ఆర్జీ-2 ఏరియా జిఎం బండి వెంకటయ్య హాజరైనారు. ఈ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరము మనం మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్ష లాంటిదని, సమయపాలన పాటిస్తూ ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. రక్షణ సూత్రాలు పాటించడం ద్వారా మాత్రమే మెరుగైన ఉత్పత్తి సాధించడం జరుగుతుందని, ఎక్స్ప్లోసివ్స్, క్వాలిటీ మేనేజ్మెంట్ ఆర్జీ రీజియన్ జిఎం బి.బైద్య అన్నారు. ఇంటి వద్ద




నుండే రక్షణతో విధులకు హాజరు కావాలని వారు అన్నారు. చేసే పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. అలాగే ఎక్స్ప్లోసివ్స్, క్వాలిటీ మేనేజ్మెంట్ ఆర్జీ రీజియన్ జిఎం బి.బైద్య సిపిఆర్ చేసుకునే విధానాన్ని సులభతరంగా ఉద్యోగులకు అర్థమయ్యే విధంగా స్వయంగా చేసి వివరించారు. ఉద్యోగులు ప్రదర్శించిన నాటిక, సంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. అలాగే ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, టీం సభ్యులు అడిషనల్ మేనేజర్ (జీఎం సిపి&పి) శ్రీఎస్.కె..మిన్హజుద్దీన్, ఇఇ సోలార్ కార్పొరేట్ టి.వీరన్న,భూపాలపల్లి ఎస్ఎస్ఓ ఎల్.దయాకర్, అడిషనల్ మేనేజర్ ఎన్విర్మెంట్ కార్పొరేట్ ఏం.ప్రసాద్, మరియు డా.ఓ వెంకటేశ్వర్లు, ఏం.మురళీకృష్ణ, ఏ.మహేశ్, ఏం.శ్రీకాంత్, ఎన్.అనిల్ కుమార్, ఓసిపి-3 ప్రాజెక్టు అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, గని మేనేజర్ భారత్ కుమార్, గని రక్షణాధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఓసిపి-3 గని మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర ఉద్యోగులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడలు వంచి ఉద్యోగాలు సాధించుకుందాం

**- ఈనెల 15న అనియత విద్యా సూపర్వైజర్ల, టీచర్ల సమావేశానికి కదలి రండి**

**- రాష్ట్ర అధ్యక్షులు కే సమ్మిరెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





రాష్ట్రంలోని అనియత విద్య సూపర్వైజర్లు, టీచర్ల ప్రత్యేక సమావేశం ఈనెల 15న హైదరాబాదులోని ఎన్టీఆర్ గార్డెన్ సెక్రెటేరియట్ ప్రక్కన నిర్వహించే రాష్ట్రవ్యాప్త సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని అనియత విద్య సూపర్వైజర్లు, టీచర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే సమ్మిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ మెడలు వంచి మన ఉద్యోగాలు మళ్ళీ సాధించుకుందామని, ఈనెల 15న నిర్వహించే సమావేశానికి హైకోర్టు అడ్వకేట్ మధుకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం చేసిన కార్యక్రమాలు అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ విద్యాశాఖ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కమిషనర్ గార్లతో జరిపిన చర్చలు, న్యాయ నిపుణులు పాలకవర్గ నాయకులతో జరిపిన చర్చలు తెలియపరచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం సూచనలు, సలహాల మేరకు సంఘం ముందుకు వెళుతూ నిర్వహించే పనులపై తెలియపరచడం జరుగుతుందన్నారు. అన్ని జిల్లాల నాయకుల సూచన మేరకు 23 సంవత్సరాలు పనిచేసిన మనలను ప్రభుత్వపరమైన అన్ని కార్యక్రమాలు చేసిన మనలను 2001 మార్చి 31న తొలగించి కొందరికి మాత్రం సి ఆర్ పి లుగా విద్య శాఖలో అవకాశం ఇచ్చి మిగిలిన వారిని వీధుల వెంట తిప్పుతున్న ప్రభుత్వం మెడలు వంచి సాధించుకుందాం అన్నారు. హైకోర్టును ఆశ్రయించుటకు కొంతమంది అధికారులు, పాలకవర్గ నాయకుల సలహాల మేరకు సంఘం హైకోర్టును ఆశ్రయించే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, కావున ఉమ్మడి తొమ్మిది జిల్లాలలో 2001 మార్చి వరకు అనిత విద్యలో పనిచేసిన వయసు పైబడిన వారు వయస్సు ఉన్నవారు ఈ సమావేశమునకు తప్పక హాజరు కాగలరని రాష్ట్ర అధ్యక్షులు కే సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ కోరారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పూజ చేయడం వలన అష్టైశ్వర్యా లతో పాటు ఆయురారోగ్యాలు అధికంగా సిద్ధిస్తాయని ప్రముఖ పురోహి తులు శ్రీశ్రీశ్రీ చక్రవర్తి పురుషోత్తమచార్యులు, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫో ర్స్ మెయిన్ క్యాంపస్‌లో నిర్వహించినటువంటి పదునెట్టాంబడి పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో వారు మాటాడుతూ అయ్యప్ప స్వామి సకల శుభాలకు నిలయమని, స్వామి వారి పూజ ఆచరించిన వారికి అన్ని రకాలుగా లాభాలు చేకూరుతాయని తెలుపుతూ ప్రతి ఒక్కరు స్వామి వారి నామస్మరణ చేసి ఆయురారోగ్యాలతో పాటు విజయాలు చేకూరుతాయని తెలుపుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేయడం చాలా హర్షించదగ్గ విషయమని, వారు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించే విధానం ఇతర విద్యాసంస్థలకు మార్గదర్శకమని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. లోక కళ్యాణార్థం చేపడుతున్నటు వంటి కార్యక్రమాలు వారికి, పరివారానికి స్వామివారి కృపా కటాక్షం ఎల్ల ప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజ చేయడం పూర్వజన్మ సుకృతమని భావిస్తూ స్వామివారి పవిత్రమైన దీక్షలో 41 రోజులపాటు నియమనిష్ఠంగా ఉండడం చాలా గొప్ప విషయమని అన్నారు. అదేవిధంగా పట్టభద్రులు అందరు కూడా ఉద్యోగాలు సాధించాలని ఆ భగవంతుని బాధిస్తున్నారని కోరారు ఏ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యజమాన్యాలు శ్రేయోభిలాషులు అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి అల్ప చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని చేసినటువంటి భజనలు ఆధ్యాత్మిక ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాయి.

## వరి కొయ్యలను కాల్చొద్దు... కలియదున్నండి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామం లో వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను గురించి వ్యవసాయ విస్తరణ అధికారి చందా రాకేష్ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారని, గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోందని అన్నారు. రెండో పంట వేసేందుకు వీలుగా వాటిని రైతులు తగలబెడుతున్నారని, దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి కొంత కాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్ మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డయాక్సైడ్ గాలిలో కలుస్తోందని, దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయని పేర్కొన్నారు. రైతులు వరి కోశాక కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం కాబట్టి వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని రైతులకు అవగాహన కలిపిస్తున్నాం అని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో రోటరీ మల్చర్ యంత్రం ద్వారా ఈ వరి కొయ్య దొబ్బిని చిన్నచిన్న ముక్కలుగా మల్చింగ్ చేయడం ద్వారా వరి కొయ్య తొందరగా మునిగిపోయే అవకాశం ఉన్నది కాబట్టి 43 హెచ్.పి ట్రాక్టర్ ఉన్నవాళ్లు కెవికె జమ్మికుంట కు వెళ్లి ఈ రోటరీ మల్చర్‌యంత్రాన్ని ఉచితంగా తీసుకొని ఈ కొయ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు.

## సంక్షేమ హాస్టళ్ళ ను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణం లోని పలు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళ ను ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్ శుక్రవారం తనిఖీ చేశారు. డిగ్రీ కళాశాల మహిళా హాస్టల్ భవనం జూనియర్ కళాశాల బాలుర హాస్టల్ భవనం బీసీ హాస్టల్ ఎస్సీ హాస్టల్ గర్ల్స్ హాస్టల్ తో పాటు ఇతర సంక్షేమ హాస్టలను కిరణ్ ప్రకాష్ పరిశీలించారు. హాస్టల్ భవనాలు అందులో ఉన్న బాత్ రూంలు వంట గదులు ఆహార నాణ్యత బెడ్లు బెడ్ షీట్లు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వివిధ హాస్టల్లో ఉన్న లోపాలను నమోదు చేసుకున్నారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని సంక్షేమ హాస్టల్ లను తనిఖీ చేస్తున్నామని క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీకి సన్మానం

**సూర్య, హుజురాబాద్**

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి పవిత్రన్ లను శుక్రవారం ప్రజా సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, వేల్పుల రత్నం, బోడుగే మల్లయ్య, మట్టెడ ప్రకాష్, అంబాల రవీందర్, కట్కూరి రాజేందర్, రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, బత్తుల రాజలింగం, ఐలయ్య, మాడుగుల ఓదెలు, కొమురయ్య, సతీష్, భువన చంద్ర, ఇమ్మడి వేణు కుమార్, స్వామి, భాస్కర్, రాజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు పోతిరెడ్డిపల్లి, వీణవంక విద్యుత్ సబ్ స్టేషన్ యందు మరమ్మతులు చేస్తున్నందు వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ఏఈ సురేష్ తెలిపారు. వీణవంక, రెడ్డిపల్లి, కనగర్తి, శ్రీరాములపేట, నర్సింగాపూర్, లక్ష్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, గోవిందాపూర్, విలాసాగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున వినియోగదారులు సహకరించి ముందస్తుగా అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని ఏఈ తెలిపారు.

## ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలి

**సూర్య కోరుట్ల**




ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి. కోరుట్ల పట్టణ మండల ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు,మహిళ సోదరీమణులు డప్పు కళాకారులు సింధు మాదిగల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు. వక్తలు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఈ ఒక్క కార్యక్రమం నాంచుతూ వస్తూ కమిషన్లు కమిటీలు వేస్తూ వస్తున్నారు కానీ ఇప్పటి వరకి ఏ ఒక్క నాయకుడు గానీ పూర్తిస్థాయిలో వర్గీకరణ చేపట్టలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భారత దేశంలోనే మొట్టమొదటిసారి మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఏ,బి,సి,డి ల వర్గీకరణ చేస్తామని వాగ్దానం చేశారని స్వీకరణ అనంతరమే ఉపయోగ భర్తీ చేస్తామని చెప్పి మర్చిపోయారని ఇప్పుడు తాజాగా ఒక కమిటీ వేశారని ఆ కమిటీ కాల యాపన కోసమే కానీ మరొక విషయం లేదని వక్తలు అన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజ య్య తో పాటు కొంతం రాజం,రాజశేఖర్,మోర్తాడ్.శ్రీ నారాయణ,ఎర్ర శంకర్,జిల్లా ఉపాధ్యక్షుడు బలవంతుల సురేష్,పేట భాస్కర్,రాజేష్,సిహెచ్ లక్ష్మణ్, డివిజన్ నాయకులు శని గారపు వినోద్ అన్ని గ్రామాల కార్యకర్తలు మహిళా సోదరిమణు లు పాల్గొన్నారు.



ఏ కమిటీలతో సంబంధం లేకుండా తొందరగా ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టాలని ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించినట్లు తెలియజేశారు.

## చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజుకు శుభాకాంక్షలు

**సూర్య కొత్తపల్లి**




చెస్ చాంపియన్ గా గుకేశ్ దొమ్మ రాజు కు శుభాకాంక్షలు కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్రమౌళి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు గొప్ప విజయం అందించాడు అని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

## - పలు ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ - నాలుగోరోజు నల్ల గుడ్డలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**09సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, జిల్లా అధ్యక్షులు మసురాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్ల గుడ్డను కళ్లకు కట్టుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న వినూత్న నిరసనకు టిఆర్టిఎఫ్ సంఘ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారు మాట్లాడుతూ... సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మినిమం టైమ్ స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు




15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మహేష్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర,బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత,బి రమాదేవి,ఎన్ పూర్ణిమ గౌతమి,పి.మాధవి,పి కిరణ్ జ్యోతి,ఎం స్వప్న, ఏ సునీత,పి కవిత, వై.భార్గవి,ఇ.లావణ్య,కే. సుప్రియ,కే.రజిత, జి పుష్కరాణి,కె మధులత,చేస్తా ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, మీనాక్షి, తిరుమల, శ్రీనివాస్, భరత్, శ్రీనివాస్, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# లీజు టెండర్‌ను రద్దు చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉన్న ఇండోర్ బ్యాట్మెంటన్, స్కేటింగ్ కోర్టులు లీజుకు ఇవ్వడానికి టెండర్ నోటీస్ ఇవ్వడం సరికాదని, వెంటనే టెండర్ నువ్వు ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి క్రీడాకారులను ప్రోత్సహించుటకు అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియాన్ని, స్కేటింగ్ కోర్టును నిర్మించారని, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇస్తే నిరుపేద క్రీడాకారులు క్రీడకు దూరమవుతారని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇవ్వకుండా టెండర్ నోటిస్ రద్దుచేసి ప్రభుత్వ నేతృత్వంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాంటి క్రీడలను కూడా ప్రభుత్వం వ్యాపారంగా చూడకుండా పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు క్రీడలను ప్రోత్సహించేందుకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తుంటే ఇక్కడ మాత్రం బ్యాడ్మింటన్, స్కేటింగ్ కోర్టులను ప్రైవేటు వ్యక్తులకు లీజుకి ఇవ్వాలని నోటీసు జారీ చేయడం విచారకరమన్నారు. ప్రభుత్వమే బ్యాడ్మింటన్, స్కేటింగ్ కోర్టులను నిర్వహించి పేద క్రీడాకారులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి లీజు టెండర్ను రద్దు చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వ్యాపార కోణంలో చూడకుండా మానవీయ కోణంలో చూడాలన్నారు. బ్యాడ్మింటన్, స్కేటింగ్ కోర్టులను, ప్రైవేటు పరం చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో క్రీడాకారులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వంపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామన్నారు

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

## - ఆర్జీ-3 జి.యం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు



సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థపై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డి.టి.రావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ఇన్స్పైర్ అవార్డుకు నోబెల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఎన్టీపీసీ లో జరిగిన జిల్లా స్థాయి బల వైజ్ఞానిక ఇన్స్పైర్ అవార్డు నోబెల్ హై స్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. సీనియర్ విభాగంలో వే స్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా కార్బన్ పూరిఫైర్..కోడ్ .. 2024WM 014 ప్రయోగానికి రోహిత్, బొబ్బిలి .శ్రీధీర్ తేజ లకు జిల్లా




ప్రథమ స్థాయి బహుమతి లభించింది. జిల్లా విద్యాధికారి మాధవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రాజా, ప్రిన్సిపాల్ ప్రణీత, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఏంవిటిసిలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల తనిఖీ బృందం పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా, 13 డిసెంబర్: ఏంవిటిసి ఆర్జీ2 ఏరియా నందు సింగరేణి స్థాయి 55వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 09 వ తేదీనుండి 21 వతేదీ వరకు నిర్వహించబడతాయి. ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు ప్రోగ్రాం కన్వీనర్, కొత్తగూడెం ఎస్ఓటు జీఎం జి.వి. కోటిరెడ్డి మరియు తనిఖీ కమిటీ సభ్యులు జి.సంభందం ఆర్జీ-2 ఎస్ఇ ఏరియా వర్క్ షాప్ , ఇంద విజయ్ సింగ్ డీజీఎం ఏంవిటిసి, బిపిఏ ప్లానింగ్ గారు హాజరైనారు. ఏంవిటిసిలు అంటే గనులలో ఉద్యోగులు సరియైన మార్గంలో నడిచే విధంగా తయారు చేసే శిక్షణ ఆలయాలు. ఇందులో శిక్షణ పొందిన ఉద్యోగులు ఇక్కడ నేర్చుకున్న రక్షణ సూత్రాలను వారి విధి నిర్వహణలో అమలు పరుస్తూ సంస్థ అభ్యున్నతికి పాటుపడుతారని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. అందుకే సంస్థలో ఏంవిటిసి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఈ సంధర్భంగా తనికి బృందం సింగరేణి నందు పాటించవలసిన రక్షణకు సంబంధించి తగు సూచనలు అందించి ఉద్యోగులతో సంభాషించి తరగతులను పరిశీలించి అభినందించడం జరిగినది. అలాగే ఆర్జీ2 ఏంవిటిసి కి వచ్చిన బహుమతిని అందజేశారు.

ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ఏంవిటిసి మేనేజర్ మురళీ కృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఏంవిటిసి ఇన్స్ట్రక్టర్లు కిషోర్, సతీష్ కుమార్, సతీష్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి నాయక్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గొంటి రవీందర్, కడప వెంకటేశం,కవిత లను మాజీ సర్పంచ్ గోపు పర్శరాములు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మురళి నాయక్ మాట్లాడుతూ....ఉద్యోగికి బదిలీ తప్పనిసరి కాబట్టి ఇక్కడ ఎలా విధులు నిర్వహించారో మరో పాఠశాలలో కూడా అలాగే పని చేసి మరింత ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగ,వట్టిమల్ల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు,ఉపాధ్యాయురాలు చందన,అంగన్వాడీ టీచర్ షీలా,సుంక భూమయ్య, రమేష్,లింగయ్య,తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట లో ప్రముఖ సీనియర్ పాత్రికేయులు వూరడీ మల్లికార్జున్ మాతృమూర్తి రామవ్వ గురువారం మృతి చెందారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని శుక్రవారంపరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకా యల ఎల్లయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కార్యదర్శి నందు గౌడ్ తదితరులు ఉన్నారు.

# అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

**సూర్య గంగాధర**



గోదావరిఖని కి చెందిన ఏండ హేచ్ డబ్ల్యూ ఎస్ బాలల సంరక్షణ సంస్థ అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందించినట్లు వివేకానంద విద్యాలయం పి.లక్ష్మారెడ్డి, జి అనంతరెడ్డి తెలిపారు. అనాథ పిల్లల కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరగా సంస్థ ప్రతినిధులకు పాఠశాల విద్యార్థులు, అధ్యాపకుల సహాకరంతో 12,589 అందించిన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనాథ అంగ వైకల్య పిల్లల అభ్యున్నతికి తమ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.

# అసలేం జరుగుతుంది ఆ ఊరిలో...?

- ఒకే నెలలో ఇద్దరు యువతుల ఆత్మహత్య.
- బలవన్మరణమా లేక మూఢనమ్మకమా..?
- గ్రామంలో చర్చనీయాంశంగా మారిన మరణాలు







**సూర్య,రాయికల్**

అసలేం జరుగుతుంది ఆ ఊరిలో..అల్లారు ముద్దుగా పెంచుకొని,చదువు సంధ్యలు నేర్పించి, పెళ్లీడుకు వచ్చిన బిడ్డలను అత్తగారింటికి సాగనంపుతామని సంబరపడ్డ సమయంలో, మృత్యువు కన్నబిడ్డలను కడ తేర్చుకపోవడంతో కన్న తల్లిదండ్రుల ఆత్మఘోష అంతా ఇంతా కాదు. ఒకే నెలలో ఇద్దరు చదువుకున్న యువతులు తమ తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తూ ఆత్మహత్యకు పాల్పడడం పట్ల గ్రామంలో వరస ఆత్మహత్యలు చర్చనీయాంశంగా మారాయి. రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన భుక్య మల్లిశ్వరి( 20) అనే యువతి శుక్ర వారం ఇష్టం లేని పెళ్లి చేసుకో లేక జీవితం పైన విరక్తి చెంది,ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదనీ తల్లి భుక్య కళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.కాగా ఇదే గ్రామానికి చెందిన మరో యువతీ గత 25 రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడింది.దీంతో ఇరు కుటుంబాలు కన్నబిడ్డలను కోల్పోయి కడు విచారంలో వున్నారు.

**యువతుల ఆత్మహత్యతో గ్రామంలో చర్చ..**

ధర్మాజీపేట గ్రామంలో ఇద్దరు యువతులు నెల రోజుల వ్యవధిలోని ఆత్మహత్యకు పాల్పడడం పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. మంచి చదువులు చదివి అందరితో కలివిడిగా తిరిగే యువతులు కన్నవారికి కడుపుకోత మిగిలిచే విధంగా ఆత్మహత్యకు పాల్పడడం పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అసలు ఊరిలో ఏం జరుగుతోంది.. యువతులు తమకు తాము బలవంతంగా క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడుతున్నారా..? లేక ఏదో తెలియని ఏమైనా కారణం ఉండవచ్చా..? లేక మూఢనమ్మకాల..అనే అంశం గ్రామంలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇట్టి మరణాలపై పోలీస్ శాఖ లోతైన విచారణ చేపడితే యువతుల బలవన్మరణమా.. ఇంకేదైనా కారణ మా,చేతబడుల రూపంలో ఏమైనా చేస్తున్నారా అనేది బయటపడుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. కానీ సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ గ్రామా లలో మూఢనమ్మకాలపై ప్రజలు ఇంకా విశ్వాసం వీడడం లేదనేది తెలుస్తున్నది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు గ్రామాలలో యువతీ, యువకులకు ఆత్మస్థైర్యం పెరిగేలా, ఆత్మ హత్యలు నివారించేలా, మూఢనవ మ్మకాలను ప్రజల్లో తొలగించేలా ప్రజా చైతన్య కార్యక్ర మాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# శివరాత్రి వరకు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత

**సూర్య సారంగాపూర్**



మహాశివరాత్రి పండుగ లోగా దేవాలయ అభివృద్ధి పనులు చేసేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావా వసంత అధికారులను కోరారు.మాజీ ఎంపీ కవిత హయంలో దుబ్బరాజన్న ఆలయ అభివృద్ధి కి నిధులను కేటాయించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు . శుక్రవారం దుబ్బ రాజన్న ఆలయాన్ని జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో మాజీ ఎంపీ కవిత ఆలయ అభివృద్ధికి 86 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.నిర్మాణ పనులు వేగంగా జరిగి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వచ్చే మహాశివరాత్రి కల్లా భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అదే విధంగా బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయానికి , కొండగట్టు ఆంజనేయ అంజన్న స్వామి దేవాలయాలకు కూడా నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.కరోనా కష్టకాలంలో 81 రోజులు కొండగట్టులో హనుమాన్ చాలీసా కార్యక్రమం చేసి తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. ఇప్పుడున్న కొందరు నేతలు శిలాఫలకం మీద పేర్లకు మాత్రమే పరిమితమయ్యారని, జగిత్యాల జిల్లా అభివృద్ధి కుంటు పట్టిందని, మళ్లీ జగిత్యాలకు కవితక్క రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు.ఆధ్యాత్మిక మరియు అభివృద్ధి పనులు చేస్తున్న కవితక్క గారిపై ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తేలు రాజు, సారంగాపూర్ మాజీ పాక్స్ చైర్మన్ సత్యం రావు, మండల యువజన అధ్యక్షులు మదన్ సిలివెరీ,ఓడ్నాల జగన్, అత్తినేని నరేష్, ఆకుల తిరుపతి, ఎండబెట్ల ప్రసాద్,సాంబారి,గంగాధర్,రమేష్,జలంధర్, అలీం, వేణు,బడివేణి రవి, బండారి వెంకటేష్ ,సుమన్ నాయక్, అరవింద గౌడ్, రవి గౌడ్,శ్రీను, సిగిరి రాజిరెడ్డి, గోపాల్ సార్. తదితరులు పాల్గొన్నారు.

# హార్టీ కల్చర్ లో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల**

హార్టీ కల్చర్ లో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం ప్రాంతీ య పరిశోధన స్థానం పోలాసలో శుక్రవారం నిర్వహించిన వజ్రోత్సవాలకు వారు హాజరయా ్యరు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్ళ ను పరిశీలించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, ఉత్తమ రైతులను సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ వ్యవసాయాన్ని పండగలా మార్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైడ్రో ఫోనిక్స్ సాంకేతికత ద్వారా కూరగాయలు పండిస్తున్నారని తెలిపారు.1975 నుండే పోలాస వ్యవసాయ క్షేత్రం ఏర్పాటుకు అడుగులు పడ్డాయని వివరిం చారు. సీడ్ ప్రసెస్ యూనిట్ దాదాపు పూర్తి కావచ్చిందని, రైతులకు చాలా ఉపయోగం అన్నారు. కో ఆపరేటివ్ స్కీమ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆర్థిక సహకారం అందిస్తున్నాయి.రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పోలాస వ్యవసాయ కళాశాల అభివృద్ధి కి నిదులు మంజూరు చేసి అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. వర్మి కంపోస్టు అనేది వ్యవసాయానికి లాభం అని రైతులు పంట వ్యర్థాలు కాల్చడం వల్ల వాతావరణానికి, భూమి సారం నష్టం కలుగుతుంది రైతులు ఆలోచన చేయాలని అన్నారు. సోషల్ వెల్ఫేర్ అగ్రికల్చర్ కళాశాల కోరుట్ల నుండి జగిత్యాలకు వస్తున్నట్టు వివరించారు.పామాయిల్ పంట 6 వేల ఎకరాల్లో సాగు చేశారని, పంట విస్తీర్ణం ఇంకా పెంచాల్సిన అవసరం ఉందనీ,వ్యవసాయ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ రఘురాం, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,సత్య ప్రసాద్,కోటేశ్వర రావు,అధ్యాపకులు,, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఫ్లిప్‌కార్ట్ సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఇ కామర్స్ సప్లై చైన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సర్టిఫై చేయడానికి మార్గదర్శక చొరవగా 2021లో సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్ సీఓఏ)ని స్థాపించిందని ఫ్లిప్‌కార్ట్ రీ కామర్స్ హెడ్ హేమంత్ బద్రీ తెలిపారు. వేగంగా పెరుగు తున్న ఇ కామర్స్ సెక్టార్‌లో విజయం సాధించడంలో స్థానిక సరఫరా గొలుసు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో వారికి సహాయం చేయడానికి తక్కువ స్థానిక పరివాహక ప్రాంతాల నుండి యువకులకు (ఎస్ సీఓఏ)ఉచిత, పరిశ్రమ సంబంధిత శిక్షణను అందిస్తుందన్నారు. 2024లో 3,000 మంది అభ్యర్థులకు 20 శాతం మంది మహిళలతో ఎస్ సీఓఏ శిక్షణ ఇచ్చిందన్నారు. , వైవిధ్యం, చేరికపై ఫ్లిప్‌కార్ట్ నిబద్ధతను వివరిస్తుందని, ఫ్లిప్‌కార్ట్ సౌకర్యాలు ఆన్‌లైన్ క్లాస్‌రూమ్ సెషన్‌లలో 45 రోజుల హ్యాండ్-ఆన్ అనుభవం ద్వారా పాల్గొనేవారు వాస్తవ ప్రపంచ కార్యాచరణ నైపుణ్యాలను పొందుతారన్నారు.ఇ కామర్స్ ప్రయాణంలో మిలియన్ల కొద్దీ స్థానిక కంపెనీలకు సహాయం చేయడానికి , దేశం యొక్క సమ్మిళిత ఆర్థిక వృద్ధికి సహకరించడానికి దృఢంగా కట్టుబడి ఉందిసప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్ సీఓఏ) విద్యార్థులు మరియు కాబోయే నిపుణులకు ఇ-కామర్స్, రిటైల్ మరియు వేర్‌హౌసింగ్‌లో వృత్తులకు సంబంధించిన ఉపయోగకరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు.

# జగిత్యాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని 17వ వార్డు జాంభాగ్ లో 5 లక్షలతో డ్రైనేజీ స్లాబ్, 5వ వార్డులో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డు లో దాదాపు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. జగిత్యాల పట్టణం లో గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా ప్రతి వార్డు లో మెజారిటీ ఇచ్చారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జగిత్యాల కాంట్రాక్టర్ ల 10 కోట్ల పాత బకాయిలు రాయికల్ 3 కోట్ల బకాయిలు విడుదల చేయటం జరిగింది అని వివరించారు.30 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రజల భాగస్వామ్యం తో పట్టణం అభివృద్ధి సాద్యమని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి అన్నారు.హైడ్రా ను ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఎఫ్ టి ఎల్ ,బఫర్ జోన్ల రక్షనకే హైడ్రా అన్నారు. ప్రజలకు మంచినీటి పథకాల స్కీం అమలు లో ప్రజా ప్రతినిదులు చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ లు సిరికొండ పద్మ సింగారావు, గుగ్గిళ్ళ హరీష్, ఏఈ అనిల్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,చేట్ పల్లి సుధాకర్,రచర్ల విజయ్,లవంగ రాజేందర్, ఎలగందుల రవి, కాత్రోజ్ గిరి,మహేష్, రామ్మోహన్ రావు,రంగు మహేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి,కౌన్సిలర్ లు పంబాల రాము, నవీన్,రాము, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కృతికా నక్షత్రం పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్ లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని ఉమాసుతుడైన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు విశేష అభిషేకం. ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారలకు నూతన వస్త్రాలంకరణ చేసి విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.

# 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ధర్మమే గెలిచింది

**- రమేష్ బాబు పౌరసత్వంపై తీర్పు న్యాయస్థానాలపై నమ్మకం కలిగించింది**

**- హైకోర్టు తీర్పు హేతుబద్ధంగా లేదనడం సిగ్గు చేటు**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 15ఏండ్ల క్రితమే రమేష్ బాబు దేశ పౌరుడు కాదని నేను చెప్పిందే నిజమైందన్నారు. గత 15ఏండ్లుగా నాతో పాటు నడిచి నాకు అండగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు, ఆనాటి సిఎం రాజశేఖర్ రెడ్డి, ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రులు రత్నాకర్ రావు, జీవన్ రెడ్డిలతో పాటు కేంద్ర మంత్రులకు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 15 ఏళ్ల ధర్మ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరితో పాటు నేను చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రపంచానికి తెలియజేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు తెలిసి ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి కేసు నమోదు కాలేదని, రమేష్ బాబుది లా మేకర్ చరిత్ర కాదు లా బ్రేకర్ చరిత్ర అని దుయ్యబట్టారు.ఇంత జరిగినా తీర్పు హేతుబద్ధంగా లేదని, నన్ను నిరాశపరిచిందని రమేష్ బాబు అనడం, ముమ్మాటికి భారతదేశ పౌరుడిని అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికీ 45 సార్లు రమేష్ బాబు జర్మనీ పౌరుడని నిరూపించబడిందని, అయినప్పటికీ ఇంకా ఆయనకు బుకాయింపు ఎందుకని ప్రశ్నించారు.రమేష్ బాబు భారతదేశాన్ని మోసం చేస్తున్నారు తప్పితే జర్మనీ కాదన్నారు. నేను చేసిన పోరాటం వల్ల 2013లో రమేష్ బాబు భారతదేశ పౌరసత్వం తీసుకున్నాడని, రమేష్ ఏనాడు పౌరసత్వం తీసుకున్నాడో ఆనాడే నేను నైతికంగా గెలిచానని తెలిపారు.రమేష్ బాబు జర్మనీని ప్రేమిస్తూ భారతదేశాన్ని నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నాడని, 2013 నుండి 2023 వరకు ఆయన ఓసీఐ కార్డు కలిగి ఉన్న మాట నిజం కాదా అని నిలదీశారు.2019లో మళ్లీ ఒకసారి జర్మనీలోని బెర్లిన్ లో ఓసిఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడని, ఇక్కడ ఎమ్మెల్యే అని చెబుతూ అక్కడ ప్రొఫెసర్ అని చెప్పుకునే వాడన్నారు.నాలుగు సార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన దొంగ రమేష్ బాబు అని మండిపడ్డారు. రమేష్ బాబు తీరుతో ఆయన వంశానికి, ఆయన తల్లిదండ్రు లకు చెడ్డ పేరు తీసుకువచ్చాడన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డానని, అందుకే ఈనాడు నేను గెలిచానన్నారు. ఎవరిన్ని చేసినా చివరికి న్యాయమే గెలిచిందన్నారు. భారత న్యాయవ్యవస్థలో ఈ తీర్పు ఒక చక్కటి వేదికగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.రమేష్ బాబు 1991లో భారత దేశ పౌరసత్వం రద్దు చేసుకుని మళ్ళీ మూడు 2009లో భారతదేశ పౌరసత్వం పొందారని, 2013 సంవత్సరంలో జర్మనీ పాస్పోర్ట్ రెన్యువల్ చేసుకున్నది తప్ప భారతదేశ పాస్పోర్ట్ ఎందుకు రెన్యువల్ చేసుకోలేదన్నారు.ఐదు సార్లు తీర్పు వచ్చిన ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.ఓసీఐ కార్డు ఉన్న వ్యక్తి భారతదేశంలో ఓటు వేయడానికి అనర్హుడని, మళ్లీ పది సంవత్సరాలు ఓసి కార్డు పొడిగించమని ఎందుకు అడిగారన్నారు.తన పరపతి ఉపయోగించి ఓటర్ లిస్టులో పేరు ఎక్కించుకున్నారని, దరఖాస్తు సమయంలో ప్రస్తుత దేశం జర్మనీ అని పూర్వపు దేశం భారతదేశం అని చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు.తప్పైందని క్షమించమని అడగాల్సింది పోయి మళ్లీ తీర్పు పట్ల నిరాశచెందడం ఎంతవరకు సబబన్నారు. ఇప్పటికైనా అర్థం చేసుకొని లేనిపోని ఆరోపణలు చేయడం మానేసి నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ఎన్ని అవంతరాలు ఎదురైన ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను చివరి వరకు ప్రజల క్షేత్రంలోనే ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళ ఎందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు 15 సంవత్సరాలుగా ఆది శ్రీనివాస్ కు అన్యాయం జరిగిందని సాక్షాత్తు కోర్ట్ చెప్పిందని, ఓడిన నేను ప్రజల్లోనే ఉన్నానని స్పష్టం చేశారు.ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం తర్వాత గెలిచిన రోజే అది కూడా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన రోజు కోర్టు తీర్పు రావడం ఆనందంగా ఉందని, న్యాయస్థానాల పట్ల ఒక నమ్మకం ఉందన్నారు .15 సంవత్సరాలుగా కోర్టులను భారతదేశాన్ని మోసం చేసినందుకు హైకోర్టు 30 లక్షల దండగ వేసిందని, బహుషా ప్రపంచంలో ఇలాంటి కేసు ఎక్కడ ఉండకపోవచ్చున్నారు. ఈ తీర్పు వలన దేశంలో ఇలాంటి తప్పు చేయడానికి భయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,మాజీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, కృష్ణ ప్రసాద్ గౌడ్ ,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, మార్కెట్ కమిటీ ,నాయకులు తో పాటు తదితరులు ఉన్నారు.

# వయసు అడ్డు రాని బైపాస్ సర్జరీ విజయవంతం

**- అపోలో రీచ్ హాస్పిటల్ కార్డియాక్ వైద్య సేవల్లో కొత్త దశను ఆవిష్కరించింది**

**- ప్రముఖ కన్సల్టెంట్ కార్డియాతోరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ కుమార్ దంగేటి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్‌లో ఒక అరుదైన వైద్య చరిత్ర సృష్టించారు. జగిత్యాల జిల్లా,సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన 84 ఏళ్ల భూమక్కకు విజయవంతంగా బైపాస్ సర్జరీ నిర్వహించి, ఆరోగ్యంగా జీవించడానికి మరో అవకాశం అందించారు . మంగళవారం అపోలో రిచ్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ సంతోష్ కుమార్, అనస్థీషియా నిపుణుడు డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ 84 సంవత్సరాల భూమక్కకు బైపాస్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఇది అపోలో రీ చ్ హాస్పిటల్‌లో నిర్వహించిన తొలి బైపాస్ సర్జరీగా నిలిచిందన్నారు.అయితే 80 సంవత్సరాల దాటిన వయసు వారికీ బైపాస్ సర్జరీ రిస్క్‌గా మారుతుందని, వారికి వెంటిలేటర్ అవసరం తో పాటు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. కానీ భూమక్క యాక్టవ్ గా,



ఆరోగ్యంగా ఉండటమే ఈ విజయానికి కారణం అన్నారు.భూమక్క యాక్టివ్‌గా ఉండడంతో, ఆమె కుటుంబ సభ్యులు సర్జరీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఈ సర్జరీ పూర్తిగా ఉచితంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు.వయసు పైబడిన వారికి ఎంఐసిఎస్ (మినిమిల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ) వంటి సాంకేతికతలు వృద్ధులకు కొత్త ఆశలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. చిన్న కోత ద్వారా సర్జరీ చేస్తామన్నారు. తక్కువ నొప్పి ,తక్కువ సమయం పడుతుందన్నారు. ఎముకల కట్ ఉండదని ఇన్ఫెక్షన్, రక్తస్రావం ఉండదన్నారు దీంతో వేగవంతంగా పేషంట్ రికవరీ అవుతారని పేర్కొన్నారు.అనంతరం భూమక్క మనవడు పవన్ కుమార్ మాట్లాడుతూ, "మా నానమ్మకు పునర్జన్మ నిచ్చిన డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ దామోదర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా



హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాలకే పరిమితమైన మరియు దేశవ్యాప్తంగా అతికొద్ది మంది మాత్రమే నిర్వహించగలిగిన మిక్స్ టెక్నిక్ ద్వారా %జూదీ+% కరీంనగర్ లాంటి రెండవ తరగతి పట్టణాలలో కూడా అపోలో రీచ్ హాస్పిటల్ వారు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, గుండె వైద్యానికి సంబంధించి ఉత్తర తెలంగాణలో అగ్రగామి అయిన అపోలో రిచ్ హాస్పిటల్ కాలం, సాంకేతికతతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు అత్యున్నత వైద్య విధానాలు, రోగికి ఆర్థికంగా అందుబాటులోకి ఉంచడం జరుగుతుందని తెలియజేసినారు.

# సంస్థ ఆస్తులు పరిరక్షించడం అభినందనీయం

**-సెక్యూరిటీ గార్డుకు నగదు పురస్కారం**

**-అభినందించిన జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆస్తులు పరిరక్షిం చడం అభినందనీయమనీ ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థకు సంభంధించిన 15 సిమెంట్ బస్తాలను దొంగతనంగా తరలిస్తుండగా కాపుకాసి పట్టుకున్న సెక్యూరిటీ గార్డు నీలం రవి ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అభినందించి నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేశారు. ఇంటలిజెన్స్ సెక్యూరిటి గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న నీలం రవి ఈ నెల 09 వ తేదీన పెట్రోలింగ్ చేయుచుండగా ఒక ట్రాలీ లో సిమెంట్ బస్తాలతో హనుమాన్ నగర్ వైపుగా వెళ్ళడం గమనించి వెంబడించగా సింగరేణి సంస్థకు సంభంధించిన 15 సిమెంట్ బస్తాలను దొంగతంగా తీసుకు వెల్లుతున్నట్లు తెలిసింది. ట్రాలీ డ్రైవర్ ను అడుగగా టి1- 65 నంబర్ గల క్వార్టర్ లో కాంట్రాక్టర్ ఆదీనంలో ఉండవలసిన సిమెంట్ బస్తాలు దొంగతనంగా తరలిస్తున్నట్లు తెలిసింది. పై అధికారులకు సమాచారం అందించి 15 సిమెంట్ బస్తాలు మరియు ట్రాలీతో సహ జిడికె 2 టౌన్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. వాటి విలువ సుమారు 5 వేల రూపాయలు ఉంటుంది. సంస్థ ఆస్తులు పరిరక్షించడం అభినందనీయమని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈకార్యక్రమములో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సిబ్బంది సదయ్య, కనుకుంట్ల శంకర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీల అరెస్ట్ విచారకరం

**సూర్య, రాయికల్**



పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ మెప్మా కార్యాలయంలో దీక్షకు పిలుపునివ్వగా హైదరాబాద్ కు వెళ్లిన రాయికల్ మెప్మా ఆర్పి లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని, జీతాలు తక్షణమే విడుదల చేయాలని పలు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న దీక్షకు వెళ్ళిన వారిని అరెస్టు చేయడం విచారకరం అన్నారు.అధికారుల ఒత్తిడి,వెట్టిచాకిరీలను అరికట్టాలని, ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి,గౌరవ వేతనాలు ఇచ్చి,పిఆర్సి అమలు చేయాలని, ఆర్పీలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఆర్పీలు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి 10 లక్షల బీమా ఇవ్వాలని,20వేల రూపాయల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ,వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని,అలాగే ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలలో సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని,ప్రభుత్వ కార్యక్రమాలకి మహిళలను సమీకరించడంలో,ప్రభుత్వ పథకాలకు అర్హులకు అందించడంలో గణనీయమైన బాధ్యతలను మోస్తున్నామని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు అనిత,రమ్య,జయసుధ, సుమలత,భాగ్య,అనూష,జ్యోత్స్న,రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ఆపాలి

**- జేడిఎస్**

**సూర్య, హుజురాబాద్**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే అర్హులైన నిజమైన పేదవారికి, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేసే వరకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ఆపాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించినప్పటికి ఎన్నికల కోడ్ కారణంగా పంపిణీ చేయలేకపోయిందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రేవంత్ సర్కార్ వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. నిర్మాణం పూర్తయి డబుల్ బెడ్ రూములు పేదలకు పంచకపోతే అవి వృధాగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మారముల్ల కిరణ్, బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, రాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.